# బాప్తిస్మమిచ్చు యోహాను

దేవుడు అభిషేకించిన వ్యక్తి (క్రీస్తు) రాకను ప్రకటించినందువల్ల, దేవుని తీర్పు గురించి హెచ్చరికలు చేసినందువల్ల యోహానును పాతనిబంధన కాలపు చివరి ప్రవక్త అనడం కద్దు. ఎలీసలెతు జెకర్యా అనే వృద్ధ దంపతులకు యోహాను జన్మించాడని లూకా సువార్త ప్రస్తావిస్తుంది. యోహాను జననం గురించి గబ్రియేలు దేవదూత తెలియజేసాడు. దేవుడు అభిషేకించిన వ్యక్తి రాకను సరాళం చేసే ప్రత్యేక బాధ్యతను యోహాను నిర్వర్తించాడు (లూకా 1:13-17,57-66 చూడండి).

దేవుడు చేయబోయే నూతన కార్యానికి ప్రజలందరిని సిద్దం చేసే ప్రవక్తగా సువార్తలు యోహాను గురించి వివరిస్తాయి (మత్తయి 3:1-12: మార్కు 1:4-8: లూకా 3:1-20). యోహాను ఒంటె వెంట్రుకలతో నేసిన వస్త్రాలను ధరించాడు (2రాజులు 1:8 కూడ చూడండి). మిడతలు అడవి తేనె అతని ఆహారం (లేవీయ 11:20-23) . ఇశ్రాయేలీయులు అబ్రాహాం సంతతి అయినంత మాత్రాన వారికేమి ప్రయోజనం లేదని యోహాను బోధించాడు. అవిధేయులు మధ్యకు దేవుడు పంపబోయే శక్తిమంతుడైన బోధకుని కొరకు సిద్ద పడవలసివుందని కూడ యోహాను వారికి బోధించాడు (లూకా.3:16).

తమ పాపాలు నిమిత్తం పశ్చాత్తాపపడినవారికి యోహాను బాప్తిస్మమిచ్చాడు. యోహానే అభిషిక్తుడని అనేకులు తలంచారు (లూకా 3:15) అయితే, క్రీస్తు (అభిషిక్తుడు) తనకంటే శక్తిమంతుడని యోహాను తెలియజేసాడు(మత్తయి 3:11,12) లూకా 3:16,17). దేవుడు లోకానికి తీర్పు తీర్చకముందు ఏలియా మరోసారి వస్తాడని అనేకులు నమ్మకం. యేసు కూడ యోహానును ఏలీయాతో పోల్చి వర్ణించాడు. దేవుని రాజ్యానికి ప్రజలను సిద్దం చేసే పని యోహాను దేనని కూడ ఆయన చెప్పాడు (మత్తయి 11:10-14): లూకా 7:27). మహా హేరోదు కుమారుడు, ఆర్కెలాయు సహోదరుడు అయిన హేరోదు అంతిపా (మత్తయి 2:19-22) బాప్తిస్మమిచ్చు యోహాను మరణానికి కారకుడు (మత్తయి 14:1-12): మార్కు 6:14-29).